LVPEI
So that all may see

# వార్తలు@
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

మే 2019

## కార్యక్రమాలు & వార్తలు

ఏప్రిల్ 5వ తేదీన చేసిన 100వ కార్నియా మార్పిడితో ఎల్విపిఇఐ తన గ్రామీణ కేంద్ర నేత్ర సంరక్షణా వ్యవస్థలో ఒక అసాధారణ కార్యాన్ని సాధించింది. ఒక గ్రామీణ నేత్ర సంరక్షణా కేంద్రంలో చేసిన మొట్టమొదటి కార్నియా మార్పిడి మార్చి 2016లో ధూళిపాళలో జరిగింది. కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలో తెలంగాణాలోని ముధోల్ మరియు పాలొంచ, ఆంధ్రప్రదేశ్‌లోని ధూళిపాళ మరియు నెల్లూరు ద్వితీయ శ్రేణి కేంద్రాలు సమిష్టిగా వంద కార్నియా మార్పిడులను చేసారు.








ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ సభ్యులు వివిఎస్ లక్ష్మణ్, టామ్ మూడీ, యూసుఫ్ పఠాన్ మరియు సిద్ధార్థ్ కౌల్ వైటథాన్ టీ-షర్ట్ మరియు పరుగుకి ఇచ్చే మెడల్‌ను ఆవిష్కరించారు.

మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మద్దతుతో హైదరాబాద్ మురికివాడలలో దృష్టిమాంద్యం మరియు ప్రారంభ జోక్య సేవలను సమగ్రపరుస్తూ నిర్వహిస్తున్న రెండు సంవత్సరాల సమాజ ఆధారిత దృష్టిమాంద్య పునరావాస కార్యక్రమం మార్చి 31వ తేదీన ముగిసింది.




సింక్రోనీ అవసరంలో ఉన్నవారికి కార్నియా మార్పిడులను అందించడమనే లక్ష్యంగల తమ 'ఆల్ ఫర్ ఐస్' కార్యక్రమంలో భాగంగా ఎల్విపిఇఐకి ఆర్థిక మద్దతును ఇస్తున్నది. సింక్రోనీ ఎగ్జిక్యూటివ్ వైస్-ప్రెసిడెంట్ మరియు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బ్రియన్ డౌబల్స్; మరియు సీనియర్ వైస్-ప్రెసిడెంట్ ఆండీ పాన్నేరీ చెక్కును ఎల్విపిఇఐ బృందానికి అందజేశారు.

ఆర్వోపీ గురించిన అవగాహనను పెంచడానికి మరియు తల్లిదండ్రులు మరియు సంరక్షకులకు ఒక వేదికనివ్వడానికి 'సపోర్ట్ గ్రూప్ ఫర్ ప్రీమెచ్యూర్ చిల్డ్రన్ విత్ ఆర్వోపీ'లో సమోదుచేసుకునేందుకు కృషి జరుగుతున్నది. కీలక భాగస్వాములతోసహా బృందం మొదటి రెండు సమావేశాలు ఎల్విపిఇఐ హైదరాబాద్‌లో జరిగాయి.



## గౌరవాలు & పురస్కారాలు

డా సుభద్రా జలాలీ ఆర్వో (అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తల్మాలజీ) ఇంటర్‌నేషనల్ ప్రోగ్రాం కమిటీలో పనిచేసేందుకు ఆహ్వానించబడ్డారు.

డా రమేష్ కేకున్నయ కరెంట్ ఐ రిసెర్చ్ – పీడియాట్రిక్ విభాగం సంపాదకీయ బోర్డులో నియమించబడ్డారు.



ఒడిషా మరియు తెలంగాణాలలో ఆర్వోపీ సంరక్షణలో మార్గదర్శులైన డా తాపస్ రంజన్ పధి మరియు డా సుభద్రా జలాలీ లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ఐ హెల్త్ కన్సార్టియంలో ఎల్విపిఇఐకు ప్రాతినిధ్యం వహించారు.

## పరిశోధనలో ప్రశంసలు



హార్వర్డ్ యూనివర్సిటీ మరియు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలలోని పరిశోధకుల తోడ్పాటుతో డా సాయన్ బసు లింబల్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై రాసిన ఒక క్రమబద్ధమైన సమీక్ష 'బ్రిటిష్ జర్నల్ ఆఫ్ ఆప్తల్మాలజీ'లో ప్రచురణకై స్వీకరించబడింది. అధ్యయనం ఎల్విపిఇఐ వినూత్న స్లెట్ ప్రక్రియను కార్నియల్ స్పష్టత మరియు దృష్టిపరంగా అత్యుత్తమ దీర్ఘకాల వైద్య ఫలితాలున్న ప్రక్రియగా పటిష్టం చేస్తున్నది.



డా ఎస్ శివాజీ నేతృత్వంలో ఒక వినూత్న అధ్యయనం తదుపరి-తరం క్రమఅమరికనుపయోగించి ఆరోగ్యకరమైన మానవ నేత్రాలయొక్క కంటి ఉపరితల ఫంగల్ మైక్రోబయోమె (సంపూర్ణ ఫంగల్ వైవిధ్యం)ను అన్వేషించింది. ఇది 'ఇన్వెస్టిగేటివ్ ఆప్తల్మాలజీ అండ్ విజువల్ సైన్స్' జర్నల్‌లో ప్రచురించబడింది. వ్యాధి నివారణ సాధనం మరియు వాటి చికిత్సా పద్ధతులు తెలియని కంటి ఉపరితల వ్యాధులను అర్థంచేసుకోవడంలో ఇది దోహదపడవచ్చు.

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



దృష్టి మాంద్య పునరావాసంలో షార్ట్-టర్మ్ ఫెల్లోలు ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ మరియు నేత్ర ఆరోగ్య పిరమిడ్ నమూనాను మెరుగ్గా అర్థంచేసుకోవడానికి ఒక అవగాహనా సందర్శనను ఏర్పాటు చేసారు. వారు సమాజ ఆధారిత పునరావాస కార్యక్రమాల ప్రభావాన్ని కూడా చూడగలిగారు. ఇప్పటివరకూ ఎల్విపిఇఐ 20,000కు పైగా వివిధ విభాగాలలోని నేత్ర సంరక్షణా నిపుణులకు శిక్షణనిచ్చింది.




మొట్టమొదటి పెరిఆర్బిటల్ ఈస్థటిక్స్ కోర్సు (పాక్స్)లో ప్రాక్టీస్ చేస్తున్న చర్మవ్యాధి నిపుణులు పెరిఆర్బిటల్ సౌందర్య ప్రక్రియలలోని నైపుణ్యాలు మరియు మెళకువలను నేర్చుకున్నారు. సంవత్సరంలో మూడుసార్లు నిర్వహించే ఈ కోర్సు లక్ష్యం నిపుణులు సౌందర్య చికిత్సలను శాస్త్రీయ మరియు సురక్షిత పద్ధతిలో అమలుపరచడం.



ఎల్విపిఇఐ మరియు ఇండియా విజన్ ఇన్స్టిట్యూట్ల ఉమ్మడి కార్యక్రమమైన 39వ దృష్టిమాంద్య అవగాహనా కార్యక్రమంలో 7గురు అంతర్జాతీయ స్థాయి మరియు 67మంది జాతీయ స్థాయి ఆప్టోమెట్రిస్టులు, ఆప్తల్మాలజిస్టులు, దృష్టిమాంద్య అభ్యాసకులు, పునరావాస నిపుణులు మరియు ట్రెయినీలు పాల్గొన్నారు. దృష్టిమాంద్యం ఉన్న వారి మిగిలిన చూపును మెరుగుపరచి, ఇంద్రియ ప్రత్యామ్నాయ చర్యలను ఉపయోగించడంద్వారా వారి జీవన నాణ్యతను ఎలాగ మెరుగుపరచాలి అనేది ఈ కార్యక్రమ ప్రధాన దృష్టి.

సమగ్రమైన నర్సింగ్ సంరక్షణను అందించడానికి ఆఫ్తాల్మిక్ నర్స్ అసిస్టెంట్ కార్యక్రమాన్ని 2001లో మొదలుపెట్టారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, అస్సాం మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో సహా భారతదేశమంతటినుంచి 500మంది ట్రెయినీలతోపాటు లైబీరియా, నైజీరియా, మయాన్మార్ మరియు ఘనానుంచి కూడా ట్రెయినీలు ఈ శిక్షణను పొందారు. ప్రస్తుత ట్రెయినీల జట్టు ఒడిషా సంవత్సరాది 'పనా సంక్రాంతి' జరుపుకోవడం ఎంతో ఉత్సాహపరచింది.



## వార్షికోత్సవాలు

### ద్వితీయ శ్రేణి కేంద్రాలు

ఇచ్చోడ, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా – 14వ వార్షికోత్సవం

పర్చూరు మరియు పంగులూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 13వ వార్షికోత్సవం

కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణా – 13వ వార్షికోత్సవం

లింగాల, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణా – 13వ వార్షికోత్సవం

త్రిపురాంతకం మరియు ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 11వ వార్షికోత్సవం

దోర్నాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 11వ వార్షికోత్సవం

కుబీర్, ముధోల్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా – 10వ వార్షికోత్సవం

సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 10వ వార్షికోత్సవం

ఊటుకూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 7వ వార్షికోత్సవం

హిరమండలం, కొత్తూరు, నరసన్నపేట, రణస్థలం మరియు పొందూరు, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 5వ వార్షికోత్సవం

కంకిపాడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 4వ వార్షికోత్సవం

కావూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 3వ వార్షికోత్సవం

పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 3వ వార్షికోత్సవం

ముతుకూరు మరియు కొత్తూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 2వ వార్షికోత్సవం

పెదకురవపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 2వ వార్షికోత్సవం

వడపాలెం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 1వ వార్షికోత్సవం


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భువనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org